

తిరుపతి బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.57,840
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,166
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.67,300
రిటైల్ వెండి గ్రాము	రూ.69.30

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	35	17
చిత్తూరు	35	17
తిరుమల	31	13
గూడూరు	36	19
నగరి	36	18



జాతీయ సదస్సు

తిరుపతి ఎడ్యుకేషన్ : వెటర్నరీ కళాశాల ఆడిటోరియం వేదికగా 'కోస్తాలో వ్యవసాయ పర్యావరణ స్థితిస్థాపకత పెంపు' అనే అంశంపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో భాగంగా రెండో రోజైన గురువారం పలు అంశాలపై చర్చా గోష్టి నిర్వహించారు.

న్యూస్‌రీల్

బాధ్యతగా వ్యవహరించాలి



మాట్లాడుతున్న గోపాలకృష్ణద్వివేది

నారాయణవనం: సచివాలయ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ఏపీ వ్యవసాయ, పశుసంవర్థక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది సూచించారు. ఆయన గురువారం మండలంలోని బీమల చెరువు సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు రెండు గంటలకు పైగా సచివాలయ, ఆర్బీకేలో గడిపిన ఆయన వ్యవసాయ, ఆరోగ్య, ఇంజినీరింగ్, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లతో, రైతులతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఆర్బీకేలలో రైతుకు కావలసిన విత్తనాలు, ఎరువులు, మందులు అందుబాటులో చాలని ఆదేశించారు. వ్యవసాయ, పశుసంవర్థక, ఉద్యానవన శాఖల జిల్లా అధికారులు ప్రసాదరావు, రవికుమార్, మనోహర్‌బాబు, సతీష్, సునిల్, రమేష్, శశికల, హరిత పాల్గొన్నారు.

మే 10న పాలిసెట్

తిరుపతి ఎడ్యుకేషన్ : ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో 2023–24 విద్యాసంవత్సరంలో ప్రవేశం పొందేందుకు మే 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాలిసెట్ నిర్వహించనున్నారు. ఆమేరకు తిరుపతి కపిలతీర్థం రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి సిలబస్‌తో నిర్వహించే పాలిసెట్ ప్రవేశ పరీక్షకు పది, తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ పరీక్షకు సంబంధించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏప్రిల్ 16నుంచి మే 5వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ''పీఓఎల్‌వైసీఈటీఏపీ.ఎన్‌ఐసీ.ఇన్'' వెబ్‌సైట్‌ను చూడాలని ఆయన పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ విద్యుత్ ఎస్‌ఈ

తిరుపతి రూరల్: ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శుక్రవారం డయల్ యువర్ విద్యుత్ ఎస్‌ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీడీసీఎల్ తిరుపతి సర్కిల్ ఎస్‌ఈ మూగ కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వినియోగదారులు 9440817412 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

మార్చి 10 నుంచి డిగ్రీ పరీక్షలు

తిరుపతి ఎడ్యుకేషన్ : డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్, ద్వితీయ సంవత్సరం మూడో సెమిస్టర్ పరీక్షలు మార్చి 10 నుంచి 29వ తేదీ వరకు జరగనున్నాయి. ఆయా తేదీల్లో ఉదయం డిగ్రీ రెండో ఏడాది మూడవ సెమిస్టర్, మధ్యాహ్నం డిగ్రీ మొదటి ఏడాది ఒకటవ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఆ మేరకు ఎస్వీ యూనివర్సిటీ సీఈ దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

28న విద్యాదీవెన

తిరుపతి అర్బన్: జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా ఈనెల 28వ తేదీన విద్యార్థుల తల్లి బ్యాంక్ ఖాతాలోకి నగదు జమ చేస్తారని ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి చెన్నయ్య తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్ నుంచి విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో మొత్తం 44 వేల మంది విద్యార్థులకు లబ్ధిచేకూరనున్నట్లు తెలిపారు. జూన్ 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలు అమల్లోకి వస్తాయని వివరించారు.

రీసర్వే పూర్తిచేయండి

తిరుపతి అర్బన్: గడువులోపు భూముల రీసర్వే పూర్తి చేయాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ ఉన్నతాధికారులతో సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, డీఆర్వో శ్రీనివాసరావు, సర్వే జిల్లా ఏడీ జయరాజ్‌తో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు. రీ సర్వే రెండవ దశ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 202 గ్రామాలకుగాను 133 గ్రామాల్లో ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో మార్చి 31వ తేదీకి పూర్తి చేయాలని చెప్పారు.

పౌష్టికాహారానికే ప్రాధాన్యం

తిరుపతి అర్బన్: అంగన్‌వాడీ, వివిధ పాఠశాలలతోపాటు గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. బాల్యవివాహాలతోపాటు మైనర్ బాలికలు గర్భవతులు కావడం బాధాకరమన్నారు. అటువంటి వారికి సరైన అవగాహన కల్పించాలని చెప్పారు.

తప్పుడు రాతలపై నిప్పులు

అవే విషపు రాతలు..
నిత్యం అబద్ధపు ప్రచారాలు..

ప్రజాబద్ధంగా వ్యవహరించాల్సిన ఈనాడు దినపత్రిక దిగజారిపోయింది. రాజ్యాంగంలో నాలుగో స్తంభమైన పత్రికల పరువును మంటగలుపుతోంది. నిత్యం ఓ రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తూ.. ఆ పార్టీ నేతను అందల మెక్కించేందుకు అడ్డదారులు తొక్కుతోంది. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ తప్పుడు కథనాలు ప్రచురిస్తోంది. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు అబద్ధపు రాతలతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తోంది. గన్నవరం ఘటనకు కారకుడైన టీడీపీ నేత పట్టాభి వ్యవహారంలో పతాక శీర్షికన ప్రచురించిన కథనమే దీనికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. దీనిపై జిల్లా వ్యాప్తంగా నిరసన పెల్లుబికింది.



నారాయణవనం: ఈనాడు ప్రతులను తగలబెడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం, వైఎస్సార్‌సీపీ నేతలు

- అబద్ధపు రాతలపై జనాగ్రహం
- ఈనాడు దినపత్రిక ప్రతుల దహనం
- నారావారి గడ్డపై నిరసనల పర్వం

సాక్షి, తిరుపతి : ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా.. అబద్ధపు రాతలతో ప్రజలను మభ్యపెడుతున్న ఈనాడుపై జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకుడు పట్టాభిని తీవ్రంగా కొట్టారంటూ ఈనాడులో అబద్ధపు ప్రచారం చేయడంపై గురువారం జిల్లా వ్యాప్తంగా నిరసనలకు దిగారు. 2021 ఫిబ్రవరి 3వ తేదీన తీసిన ఫొటోలను పెట్టి వార్త ప్రచురించడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు.

నారాయణవనం: నారాయణవనం బైపాస్ వద్ద ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి రామోజీరావుకు, ఈనాడుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఈనాడు దినపత్రిక పత్రిక ప్రతులను దహనం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సత్యవేడు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రమణారెడ్డి, జెడ్పీటీసీ సుమన్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బాబు, కైలాసకోన ఆలయ చైర్మన్ సుబ్రమణ్యం, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్‌లో..

నాయుడుపేట పట్టణంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సూచనల మేరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి అధ్యక్షతన నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈనాడు దినపత్రిక ప్రతులను తగులబెట్టారు. కార్యక్రమంలో ఎన్‌డీసీసీ మాజీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, చదలవాడ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, పీ రాజేష్, దారా రవి, కే అశోక్‌కుమార్, బంగారు బాబు, పీ నాగార్జున, నారాయణరెడ్డి, ఉల్ సురేష్‌రెడ్డి, రమణయ్య, బాబు, హరి పాల్గొన్నారు.



నాయుడుపేట: ఈనాడు దిన పత్రిక ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

రేణిగుంటలో..

రేణిగుంట అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈనాడు తప్పుడు రాతలను నిరసిస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, జువ్వల దయాకర్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు సుభాన్‌రాజ, ఖదీర్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, నాగరాజు పాల్గొన్నారు.



రేణిగుంట: ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నేతలు



గూడూరు: ఈనాడు పత్రిక ప్రతులను తగలబెడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, నేతలు

గూడూరు: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తప్పుడు కథనాలతో ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు ప్రజలను పక్కదోవపట్టిస్తున్నాయని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు ధ్వజమెత్తారు. పట్టణంలోని ఐసీఎస్‌రోడ్డులో ఉన్న కూరగాయాల మార్కెట్టు వద్ద ఈనాడు, ఆంధ్రజ్యోతి ప్రతులను ఎమ్మెల్యేతో కలిసి వైఎస్సార్‌సీపీ నేతలు దగ్ధం చేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, బట్టా గోపీయాదవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్)లో..



తొట్టంబేడు: చిన్నసింగమాల హైవే వద్ద ఈనాడు పేపర్లను తగలబెడుతున్న నేతలు

ఈనాడు తప్పుడు రాతలకు నిరసనగా తొట్టంబేడు మండలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. చిన్నసింగమాల హైవే వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. జగనన్న సచివాలయాల కన్వీనర్లు(జేసీఎస్) మండల ఇన్‌చార్జి భక్తవత్సలం, వైస్ ఎంపీపీ గెరటారెడ్డి, కన్నలి భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుబ్రమణ్యం, మాజీ సర్పంచ్ అల్లెయ్య, సచివాలయ కన్వీనర్స్ భాస్కర్‌రెడ్డి, సుబ్బరాయులు, మోహన్, నరసింహులు, మునిరాజ, ప్రసాద్, రాజేంద్ర, ఓంకార్ సుబ్బయ్య పాల్గొన్నారు.

చంద్రగిరిలో..

చంద్రబాబునాయుడు సొంత మండలమైన చంద్రగిరి టవర్ క్లాక్ సెంటర్‌లో గురువారం సాయంత్రం ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఈనాడు దిన పత్రికలను తగులబెట్టారు. ఈనాడు సంస్థ అధినేత రామోజీరావును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తన సొంత గడ్డను ఏనాడూ అభివృద్ధి చేయని చంద్రబాబు తమ మండల వాసి అని చెప్పుకోవాలంటేనే సిగ్గేస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



చంద్రగిరి టవర్‌క్లాక్ సెంటర్‌లో ఈనాడు దినపత్రిక ప్రతులను దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

శ్రీకాళహస్తి రూరల్‌లో..

శ్రీకాళహస్తి మండల ఎస్సీసెల్ ఆధ్వర్యంలో ఏర్పేడు–వెంకటగిరి ప్రధాన మార్గంలోని వాంపల్లి జంక్షన్‌వద్ద ఈనాడు దినపత్రికలను తగులబెట్టి నిరసన తెలిపారు. ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి పోలి గుణ, నాయకులు సక్కా పెంచలయ్య, చేమూరు సురేష్, రమణయ్య, మోహన్, చిన్న, సుధ, రత్నం, శేఖర్, ఈశ్వరయ్య, దొర, శంకరయ్య, రంగయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు చెరుకూరు చిన్నమనాయుడు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి : దహనం చేస్తున్న నేతలు

శ్రీకాళహస్తిలో..

చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్‌ను ఫాలో అవుతూ తప్పుడు రాతలతో ప్రజలను తప్పుదోవ పటిస్తున్న రామోజీరావుకు వ్యతిరేకంగా ప్రజలు, వైఎస్సార్‌సీపీ నేతలు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద ఈనాడు ప్రతులను తగులబెట్టారు. వైఎస్సార్‌సీపీ నేతలు గుమ్మడి బాలకృష్ణయ్య, సిరాజ్‌బాషా, మున్నా, జయశ్యామ్, నాని, గోరా, మురళీయాదవ్, ఆర్కాడు శంకర్, సురేష్, కంచి గురవయ్య, ముత్తు, వల్లం గోపి, ముద్దుమూడి రవి, షబ్బీరుల్లా, కార్తీక్, దినేష్, మహ్మద్ పాల్గన్నారు.



శ్రీకాళహస్తి: ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు

అట్టహాసంగా సిపాయి నామినేషన్



ఆర్వో వెంకటేశ్వర్‌కు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న సిపాయి సుబ్రహ్మణ్యం

- పాల్గొన్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, ప్రజాప్రతినిధులు
- వైఎస్సార్ సీపీ భారీ ర్యాలీ

చిత్తూరు కలెక్టరేట్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు వైఎస్సార్ సీపీ బలపరిచిన సిపాయి సుబ్రహ్మణ్యం గురువారం నామినేషన్‌ను దాఖలు చేశారు. తొలుత నగరంలోని గాంధీ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. కలెక్టరేట్‌లోని జేసీ చాంబర్‌లో స్థానిక సంస్థల రిటర్నింగ్ ఆఫీసర్, జేసీ వెంకటేశ్వర్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోనే సామాజిక న్యాయం

డిప్యూటీ సీఎం మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకతీతంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం పాటిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల వైఎస్సార్ సీపీ అభ్యర్థి సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బీసీలకు స్వర్ణ యుగం జగనన్న పాలనలోనే దక్కిందన్నారు.

ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల పర్వం

- గ్రాడ్యుయేట్‌కు 39,
- ఉపాధ్యాయ స్థానానికి 12

సాక్షి, చిత్తూరు: ఉమ్మడి ప్రకాశం–నెల్లూరు–చిత్తూరు, స్థానిక సంస్థల ఉమ్మడి చిత్తూరు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారంతో ముగిసింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లను స్వీకరించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ నామినేషన్లను స్వీకరించారు. మధ్యాహ్నం 2.45 గంటలకు నగరి నియోజకవర్గం విజయపురానికి చెందిన ధనంజయులు స్థానిక సంస్థల స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు.

చివరి రోజు ఇలా..

చివరి రోజు గురువారం గ్రాడ్యుయేట్ స్థానానికి17, ఉపాధ్యాయ స్థానానికి 5 నామినేషన్లు దాఖలయ్యాయి. గ్రాడ్యుయేట్ స్థానానికి వైఎస్సార్ సీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన, పీడీఎఫ్ అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ నామినేషన్ల వివరాలు		
16వ తేదీ	01	01
17వ తేదీ	నిల్	నిల్
20వ తేదీ	01	నిల్
21వ తేదీ	05	నిల్
22వ తేదీ	15	06
23వ తేదీ	17	05
మొత్తం	39	12

శాస్త్రోక్తంగా కలశోద్వాసన



ప్రత్యేక అలంకరణలో ఉత్సవర్లు



ధ్వజావరోహణంలో అర్చకులు



సింహ, కామధేను వాహనాలపై ..

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజావరోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ధ్వజస్తంభం వద్ద త్రిశూలంతో పాటు జ్ఞానప్రసూనాంబ సమేత సోమస్కందమూర్తి ఉత్సవమూర్తులకు సంకల్ప పూజ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బాబు, సాంబయ్య వరద గురుకుల్ ఆధ్వర్యంలో అంకురార్పణ సందర్భంగా ధ్వజస్తంభంపై అధిరోహించిన ధ్వజ పటాన్ని, ధవళ వస్త్రంతో పాటు భక్తులు సమర్పించిన చీరలను కిందకు దింపారు. తర్వాత ధ్వజస్తంభ పీఠానికి అభిషేకాలు చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. యాగశాలలో ఏర్పాటు చేసిన యాగ కలశాలను ఉద్వాసన చేసి ఊరేగింపుగా తీసుకెళ్లి ధ్రువమూర్తులకు అభిషేకం చేశారు. రాత్రి 10.30 గంటలకు స్వామి, అమ్మవార్లు సింహ వాహనం, కామధేనువు వాహనాలపై ఊరేగారు. పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు పల్లకీ సేవ

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధ్వజావరోహణం ముగిసిన మరుసటి రోజు పల్లకీ సేవ నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా శుక్రవారం రాత్రి స్వామి అమ్మవార్ల పల్లకీ సేవ నిర్వహించనున్నారు. అమ్మవారు ముందు వెళుతుండగా స్వామి వారు వెనుక అలక తీర్చడానికి వస్తారు.



కలశోద్వాసన పూజల్లో ఆలయ చైర్మన్, ఈఓ, అధికారులు

తిరుపతి @ 893

– పుట్టిన రోజు వేడుకలకు ముస్తాబైన ఆధ్యాత్మిక నగరం



ముస్తాబైన తిరుపతి

తిరుపతి మంగళం : తిరుపతి నగరం 893 పుట్టిన రోజు వేడుకలకు సర్వం సిద్ధమైంది. అద్వైత పరుషుడైన శ్రీరామానుజాచార్యుల వారి స్వహస్తాలతో పునాది వేసుకున్న గోవిందరాజ పట్నం నేడు తిరుపతిగా ఆవిష్కృతమైంది. రామానుజాచార్యులు 1130 ఫిబ్రవరి 24న గోవిందరాజపట్నం గ్రామం గరుడ ఆకారంలో ఉండేలా నాలుగు ప్రాంతాలను కలుపుతూ హద్దులను ప్రతిష్టించారు. అలా పురుడు పోసుకున్న గోవిందరాజపట్నం దినదినాభివృద్ధి చెందుతూ శ్రీరామానుజ పురంగా.. 13వ శతాబ్దంలో తిరుపతిగా మార్పు చెందింది. శుక్రవారం ఉదయం 8 గంటలకు శ్రీగోవిందరాజస్వామి ఆలయంలోని రామానుజాచార్య సన్నిధి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు.. అనంతరం సమతామూర్తి చిత్రపటంతో ఆలయ చతుర్మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించనున్నారు. మానవ వికాసవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డితో పాటు పండితులు, మేధావులు, నగర ప్రముఖులు హాజరుకానున్నారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో బీసీలకు పెద్దపీట

- చంద్రబాబు పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదు
- విలువలు దిగజారేలా 'పచ్చ' పత్రిక కథనాలు
- జగన్ అధికారంలోకి వచ్చాక రైతు రాజయ్యాడు
- మీడియా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

తిరుపతి మంగళం/తిరుమల : రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ అన్ని రంగాల్లో బీసీలకు పెద్దపీట వేశారని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. తిరుపతిలోని శ్రీవారి సన్నిధిలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కల్పించిన సముచిత స్థానం ఏ రాజకీయ నాయకుడు కల్పించలేదన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అణగదొక్కారన్నారు. ఎస్సీలుగా ఎవరైనా పుట్టాలనుకుంటారా? అంటూ ఎస్సీలను హేళన చేసిన వ్యక్తి చంద్రబాబు అంటూ మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న అధికార దాహంతో చంద్రబాబు తన కుమారుడు లోకేష్‌తో పాదయాత్ర చేయిస్తున్నారన్నారు. లోకేష్ పాదయాత్ర ప్రజాదరణ కరువై ఆయనకు వాకింగ్‌లా ఉపయోగపడుతోందన్నారు. ఎప్పుడూ చంద్రబాబు సొంతంగా పోటీచేసే ధైర్యం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ఎవరితో పొత్తుపెట్టుకున్నా గెలుపు మాత్రం వైఎస్సార్‌సీపీదేనని ధీమా వ్యక్తంచేశారు.

పట్టాభి టీడీపీలో నెల జీతగాడు

గన్నవరంలో పట్టాభి అనే వ్యక్తి అరాచకాలు సృష్టిస్తున్నాడని, అతను కేవలం టీడీపీ తరపున మాట్లాడే నెలజీతగాడు మాత్రమే నన్నారు. అలాంటి వ్యక్తి పోలీసులపై దాడికి పాల్పడితే చర్యలు తీసుకోరా? అని ప్రశ్నించారు. సీఐపై దాడి జరిగితే కేసు నమోదు చేయవచ్చునన్న కనీస ఆలోచన కూడా చంద్రబాబుకు లేకపోవడం సిగ్గుచేటన్నారు.

వారికి జ్ఞానం ప్రసాదించు స్వామీ..

అరాచకాలు సృష్టించే రాజకీయ పార్టీలకు జ్ఞానం ప్రసాదించాలని తిరుమలేశుని ప్రార్థించినట్లు డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి తెలిపారు. గురువారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా ఉన్న సమయంలో అరాచకాలు సృష్టించి ప్రజాభిమానం పొందేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. అలాంటి పార్టీలకు జ్ఞానం ప్రసాదించాలని తిరుమలేశుని ప్రార్థించానని చెప్పారు.

ఎస్వీబీసీ చానల్‌పై ఈవో సమీక్ష



సమీక్షిస్తున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి

తిరుపతి అలిపిరి: ఎస్వీబీసీ హిందీ చానల్ ద్వారా శ్రీ వేంకటేశ్వర స్వామి వైభవాన్ని దేశమంతటా ప్రచారం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలోని కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ్‌కుమార్, జియో వైస్ ప్రెసిడెంట్(ముంబయి), ఐటీ జీఎం సందీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా తిరుమల, ఇతర అనుబంధ ఆలయాల్లో నిర్వహిస్తున్న వివిధ సేవలు, కైంకర్యాలు, పండుగలు, ధార్మిక కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి భక్తుని చెంతకు తీసుకెళ్లాలన్న ప్రధాన ఉద్దేశంతో శ్రీ వేంకటేశ్వర భక్తి చానల్ ప్రారంభమైందన్నారు. ఎస్వీబీసీ తెలుగు, తమిళం, కన్నడ చానళ్లు ఇప్పటికే విశేష ప్రజాదరణ పొందాయన్నారు. ఎస్వీబీసీ హిందీ చానల్‌కు కూడా ప్రాచుర్యం కల్పించేందుకు హిందీ మాట్లాడే ప్రాంతాల్లో జియో వంటి వేదిక అవసరమన్నారు. జియో ఫైబర్ నెట్ ప్లాట్‌ఫాంలో ఎస్వీబీసీ హిందీ చానల్‌ను ప్రసారం చేయడం, ఎస్వీబీసీ ఆన్‌లైన్ రేడియోకు మరింత ప్రాచుర్యం కల్పించడంపై జియో అధికారులతో చర్చించాలని ఎస్వీబీసీ సీఈఓను ఆదేశించారు.

ఏపీహెచ్ఆర్ఎంసీ సభ్యులుగా ఈశ్వరరెడ్డి



తిరుపతి ఎడ్యుకేషన్ : ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, మానిటరింగ్ కమిషన్ (ఏపీహెచ్ఆర్ఎంసీ) సభ్యులుగా ఎస్వీ వ్యవసాయ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్‌పీ.ఈశ్వరరెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు ఏపీ ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. మూడేళ్ల పాటు ఈ పదవిలో ఆయన కొనసాగనున్నారు. గతంలో ఆయన ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని పులివెందుల హోమ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా, తిరుపతి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. తాజాగా ఆయన్ను ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, మానిటరింగ్ కమిషన్ సభ్యులుగా నియమించింది. దీనిపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

మంటల్లో విద్యుత్ స్తంభం



నాయుడుపేటటౌన్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో బుధవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ స్తంభం చుట్టూ పెద్ద మంటలు చెలరేగాయి. స్థానికులు గుర్తించి అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

20 మందికి పైగా కేసులు

ఏర్పేడు: మండలంలోని మర్రిమందలో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసానికి ప్రయత్నం, పోలీసుల విధులను అడ్డుకుని దుర్భాషలాడిన ఘటనలో 20 మందికి పైగా టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి తెలిపారు. బుధవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఏర్పేడు మండలంలోని మర్రిమందకు చేరుకున్న సందర్భంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గేట్లు ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని, అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులను అడ్డుకుని దుర్భాషలాడినట్లు పేర్కొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి అచూకీ లభ్యం

గూడూరురూరల్: స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ ప్రాంతానికి చెందిన బేల్దారి మేస్త్రీ ధర్మేంద్ర పాస్వాన్‌గా అధికారులు గుర్తించారు. ఈనెల 19వ తేదీ రాత్రి రైలులో ప్రయాణిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు తాగునీటిలో మత్తుమందు కలిపి ఇవ్వడంతో అతను మత్తులోకి జారుకున్నాడు. వెంటనే అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్లు, నగదును దొంగలించారు. ధర్మేంద్ర గూడూరు రైల్వే జంక్షన్‌లో ఈనెల 20వ తేదీ తెల్లవారు జామున దిగి అపస్మారక స్థితిలో పడి ఉండగా గూడూరు రైల్వే పోలీసులు గుర్తించి అతన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు అతన్ని కుటుంబ సభ్యులు గోరఖ్‌పూర్‌కు తీసుకెళ్లినట్టు పోలీసు అధికారులు తెలిపారు.

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
Venkatagiri Municipality
'e'-procurement Notice

Roc. No.225/2023/E1 Dated: 23-02-2023
Grant: General Fund Estimate Contract Value Rs. 4.06 Lakhs
Name of Work: Repairs to the existing pot holes in various places of 1 to 25 wards of Venkatagiri Municipality.
IFB. No. 06/VMC/MPLTY/2022-23
Bid Document download Start Time & Date : 10.00 AM on 23-02-2023
Bid Document download End Time & Date : 3.30 PM on 01-03-2023
Bid Submission Closing Time & Date : 4.30 PM on 01-03-2023
Further details can be seen @ 'e' procurement market place @ "www.eprocurement.gov.in" Mobile No. 9603361698

Commissioner. Venkatagiri Municipality

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, మీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002, ఫోన్ : 0866-2571633, 2571634, E-Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన/ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా/భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నాము. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ లక్ష్మీ సా మిల్ (అకౌంట్ నెం: 1104250202492, 1104300019211, 1104300019831) ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : జి. నరసింహ యాదవ్, డి.నెం.19-9-41/ఎ-3, అన్నపూర్ణ గుడి దగ్గర, తిరుచానూర్ రోడ్డు, తిరుపతి, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 517501. బ్రాంచ్ ఆఫీస్ : బాలాజీ నగర్, తిరుపతి, చిత్తూరు జిల్లా (110420). డిమాండ్ నోటీసు తేది: 10-12-2021 ప్రకారం, తేది:30-11-2021 నాటికి బకాయి రూ.43,23,702.02 పై (అక్షరాల నలభై మూడు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల రెండు రూపాయల రెండు పైసలు మాత్రమే) + తేది.01-12-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 21-03-2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27-03-2023, సాయంత్రం 4 గం॥ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 28-03-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు

ఆస్తి వివరాలు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ జి.నరసింహ యాదవ్ గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.5380/2004, తేది:28-07-2004 ప్రకారం: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, తిరుపతి సబ్-డిస్ట్రిక్ట్, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి పట్టణం మరియు మునిసిపల్ ఏరియా, వార్డు నెం.19, పాత తిరుపతి తిరుచానూరు రోడ్డు, తిరుపతి గ్రామ అకౌంట్స్ సర్వే నెం.141/1లోని వివిధ కొలతలతో గల ఖాళీ ఇంటి స్థలం. **ఐటమ్ నెం.1 :** తూర్పు నుండి పడమర: 15 అం॥లు లేదా 4.57 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం: 37 అం॥లు లేదా 11.285 మీ॥లు. **మొత్తం: 555 చ॥అం॥లు లేదా 61.66 చ॥గ॥లు.** **ఐటమ్ నెం.2 :** తూర్పు నుండి పడమర: 41 అం॥లు లేదా 12.505 మీ॥లు (ఉత్తరం వైపు), తూర్పు నుండి పడమర: 30 అం॥లు లేదా 9.150 మీ॥లు (దక్షిణం వైపు), ఉత్తరం నుండి దక్షిణం: 52 అం॥లు లేదా 15.86 మీ॥లు (తూర్పు వైపు), ఉత్తరం నుండి దక్షిణం: 57 అం॥లు లేదా 17.385 మీ॥లు (పడమర వైపు). మొత్తం: 1934.75 చ॥అం॥లు లేదా 214.97 చ॥గ॥లు. **ఐటమ్ నెం.3 :** తూర్పు నుండి పడమర: 22.5 అం॥లు లేదా 6.863 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం: 13 అం॥లు లేదా 3.965 మీ॥లు (తూర్పు వైపు), ఉత్తరం నుండి దక్షిణం: 16 అం॥లు లేదా 4.880 మీ॥లు (పడమర వైపు). మొత్తం: 326.5 చ॥అం॥లు లేదా 36.25 చ॥గ॥లు. మొత్తం 3 ఐటమ్‌ల ఏరియా : 312.91 చ॥గ॥లు (ఖాళీ ఇంటి స్థలం మాత్రమే) మొత్తం 3 ఐటమ్‌ల హద్దులు: తూర్పు : తిరుచానూరు రోడ్డు, దక్షిణం : గుడి, పడమర : 15 అం॥ల రోడ్డు, ఉత్తరం : 15 అం॥ల రోడ్డు.	రూ. 82.40 లక్షలు	రూ. 8.24 లక్షలు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.28-03-2023 ఉదయం 11.00 గం॥ల నుండి మ॥2.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములలో నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ibapi.in, https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/, www.pnbindia.in, వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 24-02-2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

यूनियन बैंक Union Bank of India
ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి
ఈ-ఎబి బిల్డింగ్స్, ఎస్.వి.యూనివర్సిటీ
తిరుపతి - 517502

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి -వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టిన / ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకం/ భౌతికంగా స్వాధీనం చేసుకోబడిందని అది దిగువ తెలిపిన ఋణగ్రహీత / గ్యారంటార్లను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి వున్న మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలాగే" ఉన్నది ఉన్నట్లుగా మరియు అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా ఋణగ్రహీత మరియు గ్యారంటార్లకు ఇందుమూలముగా నోటీసు ద్వారా తెలియజేయడమైనది. **రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు కింద తెలుపబడినది.**

1) శాఖపేరు మరియు వివరాలు : తిరుపతి ప్రధాన శాఖ(యుబిఐ) , అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి& పోస్ట్), తిరుపతి జిల్లా, ఫోన్: 0877-2222774

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1)శ్రీ సి.రత్నకుమార్, తండ్రి సి.రత్నం 2) శ్రీమతి సి.సత్యనాగమణి భర్త సి.రత్నకుమార్ 3)శ్రీ వై.నాగేంద్రబాబు తండ్రి వై.సత్యనారాయణ

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.43,70,113.47 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామం & పంచాయతీ, చంద్రగిరి నుండి శ్రీనివాసమంగాపురం రోడ్డుకు దగ్గర, వార్డునెం.10, బ్లాక్‌నెం.10, కొత్తపేట, భారతినగర్‌కు సమీపంలోని ప్రశాంతినగర్, సర్వేనెం.140/2, ప్లాటునెం.12(ఉత్తరంవైపుభాగం)లో వున్న అంజని హోమ్స్అపార్ట్‌మెంట్ 3వ అంతస్తు(పడమర ముఖం)లో నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.7 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా 1072 చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 31.42 చ.గ. శ్రీమతి సి.సత్యనాగమణి పేరున వున్నది. **అపార్ట్‌మెంటుకు హద్దులు:** తూర్పు: 33అ. వెడల్పు గల రోడ్డు, పడమర: ప్లాటు నెం.34 & 35, ఉత్తరం: టి.రామమూర్తి నాయుడు భూమి, దక్షిణం: ప్లాటు నెం.12, **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: ఖాళీ స్థలం, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం. **రిజర్వు ధర రూ.17,64,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.1,76,000.00**

2) శాఖపేరు మరియు వివరాలు : తిరుపతి ప్రధాన శాఖ(యుబిఐ) , అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి& పోస్ట్), తిరుపతి జిల్లా, ఫోన్: 0877-2222774

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు: 1) శ్రీ మోహన్‌రావు ఒబ్బాని తండ్రి వెంకటేశ్వర్లు 2) శ్రీమతి సుజాత ఒబ్బాని 3) వై.నాగేంద్రబాబు

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.48,97,453.25 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామలెక్కదాఖలా, టౌన్ మరియు గ్రామ పంచాయతీ, శ్రీనివాస మంగాపురం రోడ్డుకు సమీపంలోని సర్వేనెం.78, 79, 82, 86&87 లో వేసిన తుడా అప్రూవ్ లేఅవుట్ అయిన స్వర్ణముఖినగర్‌లోని నివాసయోగ్యమైన ఫ్లాట్లలో వున్న ప్లాటు నెం.184(సర్వేనెం.82/3 భాగంలో) నిర్మించిన అమ్మ హోమ్స్ 3వ అంతస్తు లోని ఫ్లాట్ నెం.7 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా 1256చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 50.51 చ.గ. శ్రీ ఒబ్బాని మోహన్‌రావు పేరున వున్నది. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు:** తూర్పు: ప్లాటు నెం.185, పడమర: ప్లాటు నెం.181, 182 & 183, ఉత్తరం: ఇతరుల భూములు, దక్షిణం: 50అ. వెడల్పు గల రోడ్డు. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: ఖాళీ స్థలం దక్షిణం: లిఫ్ట్ & మెట్లు **రిజర్వు ధర రూ.20,92,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.2,09,000.00**

3) శాఖపేరు మరియు వివరాలు : తిరుపతి ప్రధాన శాఖ(యుబిఐ) , అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి& పోస్ట్), తిరుపతి జిల్లా, ఫోన్: 0877-2222774

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1) టి.సురేష్ 2) తోట భారతి భర్త టి.సురేష్ 3) ఎం.కిరణ్‌కుమార్

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.30,50,025.51 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామ పంచాయతీ మరియు టౌన్, చంద్రగిరి గ్రామలెక్కదాఖలా. శ్రీనివాస మంగాపురం రోడ్డుకు సమీపంలోని.4వ వార్డు. సర్వేనెం.78, 79,82,86 &87 లోని తుడా అప్రూవల్ పొంది స్వర్ణముఖి నగర్ పేరుతో వేసిన లేఅవుట్‌లోని ప్లాటు నెం.184(సర్వేనెం 82/3 భాగం) లో వేసిన "అమ్మ హోమ్స్" 3వ అంతస్తు నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.08 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా 1150 చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 50.51చ.గ. శ్రీ తోట సురేష్ పేరున వున్నది. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు:** తూర్పు: ప్లాటు నెం.185, పడమర: ప్లాటు నెం.181, 182 & 183, ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: 50అ.వెడల్పు గల రోడ్డు, **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు:కామన్ కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: లిఫ్ట్ & మెట్లు, దక్షిణం: ఫ్లాట్ నెం.9 **రిజర్వు ధర రూ.23,14,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.2,31,000.00**

4) శాఖపేరు మరియు వివరాలు : తిరుపతి ప్రధాన శాఖ(యుబిఐ) , అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి& పోస్ట్), తిరుపతి జిల్లా, ఫోన్: 0877-2222774

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1) పి.మురళీధర్ చౌదరి తండ్రి పి.జనార్ధన్‌నాయుడు 2) పి.రూపారాణి భర్త పి.మురళీధర్ చౌదరి

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.34,40,197.68 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, సాయినగర్ గ్రామ పంచాయతీ, సాయినగర్, తుడాపార్కు ఎదురుగా, అవిలాల గ్రామలెక్కదాఖలా సర్వే నెం.326/3సి, 326/3డి, 326/5లోని డి.నెం.4-7/2 గల భూమిలో నిర్మించిన సాయిశ్రీనివాస పార్కు వ్యూ అపార్ట్‌మెంట్ 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.103 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా 1200 చ.అ. & అవిభాజ్యవాటా విస్తీర్ణం 21.93చ.గ. శ్రీ పి.మురళీధర్ చౌదరి తండ్రి పి.జనార్ధననాయుడు పేరున వున్నది. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: ఖాళీ స్థలం, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం:లిఫ్ట్ , మెట్లు & కారిడార్. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు:** తూర్పు: రోడ్డు, పడమర: లక్ష్మీపతి స్థలం, ఉత్తరం: రామచంద్రనాయుడు స్థలం, దక్షిణం: రోడ్డు **రిజర్వు ధర రూ.26,00,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.2,60,000.00**

5) శాఖపేరు మరియు వివరాలు : తిరుపతి ప్రధాన శాఖ(యుబిఐ) , అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి& పోస్ట్), తిరుపతి జిల్లా, ఫోన్: 0877-2222774

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1) శ్రీ వై. నాగేంద్రబాబు 2) శ్రీమతి వై.రాణిప్రమీల

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.29,90,523.39 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామం & పంచాయతీ, చంద్రగిరి టు శ్రీనివాసమంగాపురం రోడ్డుకు దగ్గర, భారతినగర్‌కు సమీపంలోని ప్రశాంతినగర్, సర్వేనెం.140-2, ప్లాటునెం.12(ఉత్తరంవైపుభాగం)లోని వున్న అంజని హోమ్స్అపార్ట్‌మెంట్ 3వ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.6 యొక్క ప్లింత్ ఏరియా 1012.71చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 31.42 చ.గ. శ్రీమతి రాణిప్రమీల పేరున వున్నది. **అపార్ట్‌మెంటుకు హద్దులు:** తూర్పు: 33అ. వెడల్పు గల రోడ్డు, పడమర: 34 & 35, ఉత్తరం: టి.రామమూర్తినాయుడు భూమి, దక్షిణం: ప్లాటు నెం.12, **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం. **రిజర్వు ధర రూ.17,60,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.1,76,000.00**

6) శాఖపేరు మరియు వివరాలు: తిరుపతి ప్రధాన శాఖ, అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి(ఎటి & పోస్ట్), తిరుపతి జిల్లా ఫోన్: 0877-2222774

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1) ఎస్.పద్మావతి, 2) ఎ.వెంకటాచలపతి,

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.44,48,627.80 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామలెక్కదాఖలా, టౌన్ మరియు గ్రామ పంచాయతీ, శ్రీనివాస మంగాపురం రోడ్డుకు సమీపంలోని సర్వేనెం.78, 79, 82, 86&87 లో వేసిన ఎం.జి.బ్రదర్స్ వారి తుడా అప్రూవ్ లేఅవుట్ అయిన స్వర్ణముఖినగర్ లోని నివాసయోగ్యమైన ఫ్లాట్లు యొక్క పూర్తి విస్తీర్ణం 454.66చ.గ.(అపార్ట్‌మెంట్), ఇందులోని సర్వేనెం.82/3 భాగం లో వున్న ప్లాటు నెం.184 అమ్మ హోమ్స్ 2వ అంతస్తు లోని ఫ్లాట్ నెం.6 యొక్క విస్తీర్ణం 1256చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 50.51 చ.గ. శ్రీమతి ఎస్.పద్మావతి పేరున వున్నది. అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.185, పడమర: ప్లాటు నెం.181, 182 & 183, ఉత్తరం: ఇతరుల భూములు, దక్షిణం: 50అ. వెడల్పు గల రోడ్డు, ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం.5, దక్షిణం: ఖాళీ స్థలం **రిజర్వు ధర రూ.21,94,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.2,19,000.00**

7) శాఖపేరు మరియు వివరాలు : తిరుపతి ప్రధాన శాఖ , అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి& పోస్ట్) తిరుపతి జిల్లా, ఫోన్: 0877-2222774

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1) నల్లగట్ల వెంకటాద్రినాయుడు 2) ఎన్.లీలావతి, 3) వై.నాగేంద్రబాబు

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.31,36,574.69 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామలెక్కదాఖలా, టౌన్ మరియు గ్రామ పంచాయతీ, శ్రీనివాస మంగాపురం రోడ్డుకు సమీపంలోని సర్వేనెం.78, 79, 82, 86&87 లో వేసిన ఎం.జి.బ్రదర్స్ వారి తుడా అప్రూవ్ లేఅవుట్ అయిన స్వర్ణముఖినగర్ లోని నివాసయోగ్యమైన ఫ్లాట్లు యొక్క పూర్తి విస్తీర్ణం 454.66చ.గ.(అపార్ట్‌మెంట్), ఇందులోని సర్వేనెం.82/3 భాగం లో వున్న ప్లాటు నెం.184 అమ్మ హోమ్స్ 1వ అంతస్తు లోని ఫ్లాట్ నెం.2 సూపర్ బిల్టప్ ఏరియా 1154చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 50.51 చ.గ. శ్రీ ఎన్.వెంకటాద్రినాయుడు పేరున వున్నది. అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.185, పడమర: ప్లాటు నెం.181, 182 & 183, ఉత్తరం: ఇతరుల భూములు, దక్షిణం: 50అ. వెడల్పు గల రోడ్డు, **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: మెట్లు, దక్షిణం: ఫ్లాట్ నెం.3 **రిజర్వు ధర రూ.20,00,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.2,00,000.00**

8) శాఖపేరు మరియు వివరాలు : తిరుపతి ప్రధాన శాఖ, అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి& పోస్ట్), చిత్తూరు జిల్లా, ఫోన్: 0877-2222774

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1) జన్నే బాలసుబ్రమణ్యం 2) ఎం.కిరణ్‌కుమార్

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.29,43,241.88 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామలెక్కదాఖలా, టౌన్ మరియు గ్రామ పంచాయతీ, శ్రీనివాస మంగాపురం రోడ్డుకు సమీపంలో వేసిన ఎం.జి.బ్రదర్స్ వారి తుడా అప్రూవ్ లేఅవుట్ అయిన స్వర్ణముఖినగర్ లోని నివాసయోగ్యమైన ఫ్లాట్లు యొక్క పూర్తి విస్తీర్ణం 454.66చ.గ.(అపార్ట్‌మెంట్), ఇందులోని సర్వేనెం.82-3 లో వున్న ప్లాటు నెం.184లో వున్న అమ్మ హోమ్స్ 2వ అంతస్తు లోని ఫ్లాట్ నెం.05 యొక్క విస్తీర్ణం 1150చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 50.51 చ.గ. శ్రీ జన్నే బాలసుబ్రమణ్యం పేరున వున్నది. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు:** తూర్పు: ప్లాటు నెం.185, పడమర: ప్లాటు నెం.181, 182 & 183, ఉత్తరం: వ్యవసాయ భూములు, దక్షిణం: 50అ. వెడల్పు గల రోడ్డు, **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం:లిఫ్ట్ & మెట్లు దక్షిణం: ఫ్లాటు నెం.6 **రిజర్వు ధర రూ.20,20,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.2,02,000.00**

9) శాఖపేరు మరియు వివరాలు : తిరుపతి ప్రధాన శాఖ , అన్నమయ్య సర్కిల్, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి (ఎటి& పోస్ట్), తిరుపతి జిల్లా, ఫోన్: 0877-2222774

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1) బెల్లం రామమూర్తి, 2) దాక్షాయణి

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.73,53,869.44 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, తిరుపతి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, 6వ వార్డు, కె.బి.లేఅవుట్ సమీపంలోని సింగాలగుంట, సర్వేనెం.30, కొత్త డి.నెం.6-19-ఎస్8-382 (పాత డి.నెం.6-10-388/10ఎ) లోని భూమి మరియు నివాసయోగ్యమైన భవనము(మూడు అంతస్తులు అనగా గ్రౌండ్, ఫస్ట్, సెకండ్) యొక్క విస్తీర్ణం 765 చ.అ. శ్రీ బి.రామమూర్తి పేరున వున్నది. హద్దులు: తూర్పు: ఎస్.శంకరయ్య విక్రయించిన భూమి, పడమర: బాలయ్యనాయుడు భార్య యొక్క స్థలము, ఉత్తరం: ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ కాంపౌండ్ గోడ, దక్షిణం: 20అ. వెడల్పు గల రోడ్డు. **రిజర్వు ధర రూ.60,05,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.6,00,000.00**

10) శాఖపేరు మరియు వివరాలు : ఎయిర్‌బైపాస్‌రోడ్డు శాఖ, 19, న్యూ బాలాజీ కాలనీ, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, తిరుపతి- 517501 ఫోన్: 0877-2247956/57

ఋణగ్రహీత & గ్యారంటార్లు పేరు:- 1)మెస్సర్స్ సుందర శివసాయి గ్రానైట్స్, ప్రొప్రయిటర్ దారపల్లి చిరంజీవి, 2) శ్రీ దారపల్లి చిరంజీవి, 3) శ్రీమతి ఎం.మాధవి భర్త సి.చిరంజీవి 4) శ్రీ సి.శ్రీనివాసులు నాయుడు తండ్రి ఉత్తయ్యనాయుడు

బకాయి మొత్తం: తేది: 31.01.2023 నాటికి రూ.8,60,861.52 +వడ్డీ మరియు ఇతర ఖర్చులు, వ్యయాలు

తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, తనపల్లి గ్రామ పంచాయతీ, నెం.40 -తనపల్లి గ్రామలెక్కదాఖలా సర్వేనెం.261లోని ప్లాటు నెం.117 గల నివాసయోగ్యమైన ఖాళీ స్థలం యొక్క విస్తీర్ణం 1305 చ.అ. శ్రీ సి.చిరంజీవి పేరున వున్నది.హద్దులు: తూర్పు: ప్లాటు నెం.120లోని ఖాళీ స్థలం, పడమర:40అ.వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.118లోని ఖాళీ స్థలం, దక్షిణం: ప్లాటునెం.117(భాగం)లోని ఖాళీ స్థలం . **రిజర్వు ధర రూ.6,85,000.00 డిపాజిట్టు చేయవలసిన ధరావత్తు రూ.68,000.00**

11) శాఖపేరు మరియు వివరాలు: తిరుపతి (ఈ-ఎబి) శాఖ, 1-1-12-13, ప్రధాన శాఖ, బేరివీధి, తిరుపతి, తిరుపతి జిల్లా, ఫోన్: 0877-2247934/35

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1)శ్రీ విద్యాహ్యాండ్‌లూమ్స్ ప్రొప్రయిటర్ శ్రీ వి.వేణుగోపాల్ నాయుడు 2) వి.వేణుగోపాల్ నాయుడు 3) వి.లక్ష్మి

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.39,56,165.29 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, చంద్రగిరి సబ్‌జిల్లా, తిరుపతి రూరల్ మండలం, పెరుమాళ్ళపల్లి గ్రామ పంచాయతీ, నెం.55 పుదిపట్ల గ్రామలెక్కదాఖలా, చెర్లోపల్లి టు మంగాపురం బైపాస్‌కు సమీపంలోని సర్వేనెం.224-1, 224-2, 224-3, 224-4, 224-5 లోని ప్లాటు నెం.17 గల నివాసయోగ్యమైన ఖాళీ స్థలం విస్తీర్ణం 1944చ.అ., శ్రీ వి.వేణుగోపాల్‌నాయుడు పేరున వున్నది.హద్దులు: తూర్పు: ప్లాటునెం.18 స్థలం, పడమర: ప్లాటు నెం.16, ఉత్తరం: 40అ. వెడల్పు గల రోడ్డు, దక్షిణం: సర్వేనెం.224-5 లోని భూమి. **రిజర్వు ధర రూ.32,05,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.3,20,000.00**

12) శాఖపేరు మరియు వివరాలు: తిరుపతి (ఈ-ఎబి) శాఖ, 1-1-12-13, ప్రధాన శాఖ, బేరివీధి, తిరుపతి, తిరుపతి జిల్లా, ఫోన్: 0877-2247934/35

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1)శ్రీ వంకాయలపాటి వేణుగోపాల్‌నాయుడు 2) శ్రీమతి వంకాయలపాటి లక్ష్మి

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.11,77,794.22 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, పేరూరు గ్రామ పంచాయతీ, సర్వేనెం.528/4లో నిర్మించిన సెవెన్‌హిల్స్ అర్కేడ్ అపార్ట్‌మెంట్, 4వ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.405 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా విస్తీర్ణం 1051.చ.అ. మరియు అవిభాజ్యవాటా విస్తీర్ణం 47.93 చ.గ. శ్రీ వి.వేణుగోపాల్‌నాయుడు పేరున వున్నది. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు:** తూర్పు: సర్వేనెం.528/2 లోని ఆంజనేయస్వామి దేవాలయం & సర్వేనెం.528/1 లోని ఖాళీ భూమి.. పడమర: సర్వేనెం.528/5 లోని రోడ్డు, ఉత్తరం: సర్వేనెం.526లోని కూరపాటి సుధాకర్‌చౌదరి భూమి, దక్షిణం: సర్వేనెం.528/1లోని భూమి, **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: ఖాళీ స్థలం మరియు కామన్ మెట్లు మరియు దక్షిణం: ఖాళీ స్థలం **రిజర్వు ధర రూ.45,50,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.4,55,000.00**

13) శాఖపేరు మరియు వివరాలు : శ్రీనివాసం శాఖ, తిరుమల బైపాస్‌రోడ్డు, తిరుపతి, సెల్: 0877-2247963

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : 1)మెస్సర్స్ వెంకటేశ్వర పేపర్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్ కమలాకర్ రాజ్‌పుట్, 2) కమలాకర్ రాజ్‌పుట్ 3) శ్రీమతి వరదాటి లావణ్య

బకాయి మొత్తం తేది:31.01.2023 నాటికి రూ.23,82,001.53 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

తిరుపతి జిల్లా, పుత్తూరు, పుత్తూరు మున్సిపాలిటీ, కార్వేటినగరం రోడ్డు సమీపం, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ దగ్గర, వినాయకపురం రోడ్డు, యానాది కాలనీ దగ్గర, వార్డునెం.30, సర్వేనెం.43-1ఎ, 43-1బి, 43-1సి లోని ప్లాటు నెం.66, 67, 70, 71,.72 & 73 గల నివాసయోగ్యమైన ఖాళీ స్థలాలు యొక్క విస్తీర్ణం 6080చ.అ. శ్రీ ఆర్.కమలాకర్ మరియు శ్రీమతి వి.లావణ్య ల పేరున వున్నది. **ప్లాటు నెం.66 & 67కు హద్దులు:** తూర్పు:ప్లాటు నెం.80 & 81, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.68, దక్షిణం: ప్లాటు నెం.65. **ప్లాటు నెం.70 & 71కి హద్దులు:** తూర్పు: ప్లాటు నెం.76& 77, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.72, దక్షిణం: 25అ. వెడల్పు గల వీధి. **ప్లాటు నెం.72 & 73కు హద్దులు:** తూర్పు: ప్లాటు నెం.74 & 75, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: విక్రయదారుని భూమి, దక్షిణం: ప్లాటు నెం.71 **రిజర్వు ధర : రూ.11,50,000.00, డిపాజిట్ చేయవలసిన ధరావత్తు:- రూ.1,15,000.00**

14)శాఖపేరు మరియు వివరాలు : పుత్తూరు శాఖ, 6/81, ఈశ్వరుడి గుడి వీధి, పుత్తూరు చిత్తూరుజిల్లా- 517583, ఫోన్: 08577-222282

ఋణగ్రహీత మరియు గ్యారంటార్ల పేరు : ఎ) పి.సాదుశివకుమార్, ఈయన చనిపోయిన కారణంగా వారి యొక్క వారసులు (1) అఖిల, మైనరు అయినందున వీరి గార్డియన్ (2) సాయిచందు మైనరు అయినందున వీరి గార్డియన్ మరియు బి) సుజాత ఈమె చనిపోయిన కారణంగా ఈమె యొక్క వారసులు

(1) అఖిల, మైనరు అయినందున వీరి గార్డియన్ (2) సాయిచందు మైనరు అయినందున వీరి గార్డియన్

బకాయి మొత్తం తేది: 31.01.2023 నాటికి రూ.18,71,881.72 మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు

స్థిరాస్తి వివరణ: చిత్తూరు జిల్లా, పుత్తూరు సబ్ జిల్లా మరియు మండలం, నెం.80 సముదాయం గ్రూపు, భీముని చెరువు గ్రామ లెక్కదాఖలా సర్వేనెం.77/1, 77/4 సబ్ డివిజన్ అనంతరం 77/4బి లోని డి.నెం.5-132 గల నివాసయోగ్యమైన భూమి మరియు బిల్డింగ్ విస్తీర్ణం 800 చ.అ. శ్రీ సాదు శివకుమార్ పేరున వున్నది.హద్దులు: తూర్పు: పి.శ్రీధర్ యొక్క స్థలం, పడమర: పి.ఆనందయ్య స్థలం, ఉత్తరం:నారాయణవనం మెయిన్‌రోడ్డు, దక్షిణం: ఎ.మురుగేశ్ రెడ్డి స్థలం. **రిజర్వు ధర రూ.23,00,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.2,30,000.00**

ఈ-వేలం తేది మరియు సమయం: 10.03.2023 ఉ.11.00గం॥ల నుండి మ.1.00 గం॥ల వరకు (10 నిముషాల అపరిమిత పొడిగింపుతో అనగా ఈ-వేలం ముగిసే సమయానికి 10 నిముషాల ముందు బిడ్డు వేసిన ప్రతిసారి 10 నిముషాలు పొడిగించబడును.)

విక్రయమునకు చెందిన పూర్తి నియమనిబంధనల కొరకు https://ibapi.inను వీక్షించి చూడగలరు.

రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jspను చూడగలరు.

ప్రదేశం: తిరుపతి, తేది : 23.02.2023 సం॥ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా